بسم الله الرحمن الرحيم

# ఆరాధనలు

**తహరత్ (శుద్ధి) :** "వసియా బక - ఫతహ్హిర్ - వర్‌రుజ్‌జ - ఫహ్‌జుర్

అర్థం : నీ వస్త్రములను పరిశుభ్రంగా ఉంచుము మరియు అశుద్ధిని విడిచి పెట్టుము.

1. తహరత్ ప్రాముఖ్యత : విశ్వాసం అనగా అల్లాహ తప్ప ఆరాధనకు అర్హుడు మరొకడు లేడు. అని హృదయ పూర్వకంగా విశ్వసించుట వలన ఇంతకు ముందు చేసిన పాపములన్నీ క్షమించబడును. వజూ శుద్ధి వలన చిన్న చిన్న పాపములు క్షమించబడును. అనగా దీనిని బట్టి సగం విశ్వాసం వచ్చునని అర్థమగుచున్నది.

శుద్ధి గురించి ఖుర్‌ఆన్ గ్రంధములో ఇలా ప్రకటించబడింది.

"పరిశుద్ధతను పాటించే వారిని అల్లాహ్ ప్రేమిస్తాడు"

ఒక హదీస్ గ్రంధములో ఈ విధంగా ఉన్నది. "శుద్ధి సగం విశ్వాసము"

**క్రింది సూచించ బడిన విషయాల వలన శుద్ధి చేయవచ్చును.**

వర్షపు నీరు, సముద్రపు నీరు, జమ్‌జమ్ నీరు, నదుల నీరు, బావులలోని నీరు

రెండు పీపాలు కంటే మించిన నీటిని ఎక్కువ నీరు అంటారు. ఆ నీటి యొక్క రంగు, రుచి, వాసన "అశుద్ధిమున" మారకుండా ఉండవలెను. అంత కంటే తక్కువ నీటిలో ఒక బిందువు అశుద్ధి వస్తువు పడినా మురికి అయిపోతుంది. శుద్ధిచేయుతకు పనికి రాదు.

**అశుద్ధి విషయాలు :**

1) ప్రతి ముర్‌దార్ (చేప మరియు టిడ్డిని వదిలి)

2) కారే రక్తము 3. ఋతుకాలము (హైజ్) 4) గర్భస్రావ దినములు (నిఫాస్)

5) పంది మాంసము 6) మూత్ర విసర్జన 7) వది (నీరులాంటి పదార్థము)

8) మజీ (తెలుపు నీరులాంటి పదార్థము 9) మనీ (విరియం పతనం అవటం)

10. కుక్క 11) జంతువుల మలమూత్రములు

## మల మూత్ర విసర్జన సమయంలో పాటించవలసిన అనేక విషయములను గురించి హజ్రత్ మొహ్మద్ (స॥అ॥సం॥) ఇట్లు ఉపదేశించిరి.

1) మలమూత్ర విసర్జనకై మైదానంలో గాని, మరుగు దొడ్డిలో గాని కూర్చుండినపుడు ఖిబ్లా వైపునకు ముఖముగానీ, వీపుగానీ త్రిప్పి కూర్చోరాదు (బుఖారీ, ముస్లిం)

2) "మలమూత్ర విసర్జన సమయము నందు, లేదా మరుగు దొడ్డిలో దివ్య దైవ నామములు ఉచ్చరించరాదు" (ముస్లిం)

3) "మలమూత్ర శుద్ధికి శుభ్రమైన మట్టి బెడ్డలుగాని, రాళ్ళుగానీ టిష్యూ పేపరు ఉపయోగించి వాటితో శుద్ధి చేసిన పిదప నీటితో శుద్ధి చేయుట మంచిది." (ముస్లిం) నీరు లేదా పైన చెప్పబడిన ఏ ఒక్క వస్తువుతోనైనా శుద్ధి లభించును.

4) "శుద్ధికి ఎడమ చేతిని ఉపయోగించవలెను. శుద్ధి చేసిన పిదప ఎడమ చేతిని మట్టిపై రుద్ది కడగవలెను". (దారిమి, ముస్లిం)

5) "శుద్దికి ఎముకలు, గాజుముక్కలు, ఎండిన పేడ, బొగ్గులు, గుడ్డలు తిను పదార్థములు మొదలైన వాటిని ఉపయోగించరాదు". (తిర్మిజి, నసాయి)

6) "మలమూత్ర విసర్జకై కూర్చుండినపుడు ఒకరి మర్మాంగమును మరొకరు చూచుట నిషిద్ధము". (ముస్లిం)

7) "మలమూత్ర విసర్జన చేయుచు ఒకరితో నొకరు మాట్లాడుట అసభ్యకరము ఎందుకనగా దాని వలన దేవుడు కోపపడును" (అహ్మద్)

8) "మైదానములో కూర్చుండునప్పుడు ఏదైనా అడ్డుగా ఉంచుకొని ఇతరులకు కనబడకుండా మరుగుగా కూర్చుండవలెను. మార్గములలోను, నీడలలోను మలమూత్ర విసర్జన చేయుట వలన శాపము లభించును". (ముస్లీం)

9) బిలములలో, రంధ్రములలో తేళ్ళు, పాములు మొదలగు విషపురుగులు ఉండును. అవి బయల్పడి కష్టములు కలిగించును. కావున బిలములలో మూత్రము విసర్జించరాదు (అబూదావూద్, నసయి)

10) "మలమూత్ర విసర్జన కొరకు కూర్చుండుట నిర్దేశించనపుడు నేలను సమీపించు నంత వరకు (మరుగు దొడ్డిలో ప్రవేశించ నంత వరకు) వస్త్రములను తొలగింపరాదు". (తిర్మిజి, దారిమి)

11) "నిలుచుని మూత్రము విసర్జించరాదు మరియు మూత్ర బిందువులు దేహముపై పడకుండా మెత్తని స్థలమును మూత్ర విసర్జనకై కూర్చుండవలెను". (అబూదావూద్)

12) "మూత్ర బిందువులు వస్త్రములపై బడిన నమాజు అంగీకరించబడదు మరియు మూత్ర బిందువులతో అశ్రద్ధగానున్న వారికి మూత్రశుద్ధి చేయని వారికి సమాధిలో కఠినమైన శిక్ష కలుగును" (బుఖారీ)

# గుసుల్

"గుసుల్" అనగా ఒక పద్ధతి ప్రకారం చేయు స్నానము. ఇది రెండు విధములుగా ఉంటుంది. అవి :

1) **ఫరజ్ :** - గుసులె జనాబత్

2) **సున్నత్ :** - 1) గుసులె జుమా 2) గుసులె ఈదైన్ 3) గుసలె ఇహరామ్

1) **గుసుల్ చేయు పద్ధతి :** (1) ముందు మర్మాంగమును ఎడమ చేతితో శుభ్రంగా కడుగవలెను. (2) ఆ చేతిని (ఎడమ చేతిని) మట్టిపై లేదా నేలపై రుద్ది కడుగవలెను. (3) నమాజ్ కొరకు చేయు వజూ చేయవలెను. (4) తలపై 3 సార్లు నీళ్ళు పోయవలెను. (5) పూర్తి శరీరముపై పోయవలెను. (6) ప్రదేశము మారి పాదములు కడుగవలెను (బుఖారి)

**గుసుల్ "5" సందర్భాలలో విధిగా నిర్ణయింపబడినది**

1) నిద్ర లేక మెలుకువలో విర్య పతనము అయినపుడు

2) భార్యా భర్తలు కలుసుకున్నపుడు (వీర్యము అయిన అవ్వకపోయిన)

3) స్త్రీ ఋతుకాలము మరియు గర్భస్రావ దినములను పూర్తి చేసిన తరువాత

4) మృతునికి (చనిపోయిన మనిషి)

5) కాఫిర్ (అవిశ్వాని) ఇస్లామ్‌లో చేరేముందు.

## తయమ్ముమ్ : (5 :6)

తయమ్ముమ్ అనగా నీరు దొరకని సమయంలో లేదా అనారోగ్య సమయంలో ఒక పద్ధతి ప్రకారము చేయు శుభ్రము.

**తయమ్ముమ్ యొుక్క పద్ధతి :**

రెండు చేతులను శుభ్రమైన మట్టిపై కొట్టి ఆపై ఊదవలెను. ఆ చేతులతో ముఖము మరియు చేతులు చిలమండలపై వరకు పాముకోవలెను.

**తయమ్ముమ్ గురించి ముఖ్య విషయాలు :**

1) "తయమ్ముమ్" పూర్తి గుసుల్ లాంటిది. ఎలాగైతే గుసుల్ చేయడం వలన పరిశుభ్రత పొందునో అదే విధంగా తయమ్ముమ్ వలన పూర్తి పరిశుభ్రత పొందును.

2) ఏ ఏ సందర్భాలలో "వజూ" మరియు "గుసుల్" విధించబడెనో అదే సందర్భాలలో

3) తయమ్ముమ్ కు ముందు వుజూలాగే సంకల్పం చేయవలెను.

4) తయమ్ముమ్‌కు తరువాత వుజూకు చదివే దూఆ చదవలెను.

5) తయమ్ముమ్‌కు చేతులు మట్టిపై ఒకసారి మాత్రమే కొట్టవలెను. అంతకు మించి ఎక్కువ కొట్టరాదు.

## "వజూ"

"విశ్వసించిన ప్రజలారా ! మీరు నమాజు కొరకు లేచినపుడు మీ ముఖములను, చేతులను, మోచేతుల వరకు ప్రక్షాళణం చేసుకొండి. తలపై చేతులతో రాయండి. కాళ్లను చీలమండల వరకు కడుక్కోండి". ఖుర్ఆన్

**వజూ యొక్క ఘనత :**

1 "ఎవరు వజూ శుద్ధి ఉండియు, మరల తిరిగి వజూ చేయుదురో వారికి పది పుణ్యములు లభించునని "రసూల్ కరీమ్ (స॥అ॥స॥) వారు ఉపదేసించారని ఇబ్నే ఉమర్ (ర॥జ॥) తెలిపిరి (తిర్మిజి)

2, "విశ్వాసుల యొక్క ఏ ఏ అంగములకు వజూ యొక్క నీళ్ళు తగులునో అతనికి స్వర్గములో అలంకారము లభించునని రసూలుల్లాహ (స॥అ॥స॥) గారు ఉపదేశించిరని అబూహురైర (ర॥జ) తెలిపిరి" (ముస్లీం)

**వజూ చేయునపుడు గమనింపన వలసిన ముఖ్య విషయాలు :-**

1. మొట్ట మొదట పళ్ళు త్రోము పుల్లను ఉపయోగించి పండ్లను శుభ్రపరచుకోవలెను.

2. పిదప సంకల్పము (నియ్యత్) చేయుట.

3. "బిస్మిల్లా" అని చెప్పి రెండు చేతులు మోచేతుల వరకు కడుగవలెను.

4. నీళ్ళు నోటిలోకి తీసుకొని పుక్కలించాలి.

5. ముక్కులోనికి నీరు పీల్చుకుని ఎడమ చేతితో శుభ్రపరచుకోవాలి

6. పూర్తి ముఖమును కడుగవలెను. గడ్డములోకి నీరు వెళ్ళేటట్లు చూడవలెను.

7. మొదట కుడి చేతిని, పిదప ఎడమ చేతిని మోచేతులవరకు కడగవలెను.

8. ముందు భాగము నుండి వెనుక భాగము వరకు, మరల వెనుక భాగము నుండి ముందు భాగము వరకు తల వెంట్రుకలపై మసా చేయవలెను. చూపుడు వ్రేళ్ళుతో చెవి లోపలి భాగములను, బ్రొటన వేళ్ళతో చెవుల వెనుక భాగమును శుభ్రపరచవలెను.

9. మొదట కుడి కలిని చీలమండల వరకు, పిదప ఎడమ కాలు చీలమండల వరకు శుభ్రపరచవలెను. వ్రేళ్ళ మధ్య పాదము వెనుక భాగము మడములు పొడిగా లేకుండా చూచుట మంచిది.

10. వజూ చేసిన పిదప శుద్ధిని గూర్చి సందేహము లేకుండుటకై కొంత నీరును "మర్మాంగముపై ఉన్న వస్త్రము" పై చల్లవలెనని ప్రవక్త ప్రవచనాలు.

**గమనిక :** వజూలో కనీసము ఒకసారి అంగములు కడుగవలెను. మూడు సార్లుకు మించకుండా కడుగవలెను. నీటిని వృధాగా ఖర్చు చేయ కూడదు.

## వజూ భంగమునకు కారణాలు :

1. "మా అఖ్రజ మినస్సబీలైన్" మలమూత్ర విసర్జన, మల ద్వారమునుండి వాయువు విసర్జన, వది, మజి, మనీ.

2. గాఢముగా నిదురించిన (అబూదావూద్)

3. భార్యతో సంభోగించినా, మర్మాంగముల పరస్పర స్పర్శ వలన మత్తుగానీ, మధ్యముగాని సేవించిన మరియు స్పృహ తప్పిన (అన్‌సిసా, దివ్య ఖుర్‌ఆన్)

4. వాంతు
5. మర్మాంగములను అడ్డులేకుండా ముట్టుకోవడం.
6. ఒంటె పాలు త్రాగినా
7. ముక్కు నుండి రక్తం కారడం (నక్‌సీర్)

## అజాన్

అజాన్ అనగా ప్రార్థన కొరకు పిలుచుట లేదా నమాజు వేళ అయినది అని తెలియజేయుట. మోజన్ అజాన్ యొక్క కలిమాతులను అందరూ వినేటట్లు బిగ్గరగా ఆగి-ఆగి అజాన్ ఇవ్వవలెను. (బుఖారి, ఇబ్నెమాజ)

## ఇఖామత్

ఇఖామత్ అనగా నమాజునకు నిలబడినపుడు "మౌజెన్" యొక్క (అజాన్ ఇచ్చిన వ్యక్తి) అజాన్ వాక్యములను ఒకొక్కసారి పలకటం

**ఇఖామత్ యొక్క ముఖ్య విషయాలు :**

1. ఇఖామత్‌లోని వాక్యములు ఒకొక్కసారి పలకవలెను.

2. ఇఖామత్‌లోని **"ఖద్ ఖామతిస్సలాహ్"** అని రెండు సార్లు చెప్పవలెను.

3. ఇఖామత్ చెప్పేటపుడు తొందర తొందరగా చెప్పవలెను.

**గమనిక :** మౌజన్ **హయ్యు అలస్ - సలహ్, హయ్యు అలల్ - ఫలాహ్** అని రెండు సార్లు పలికినపుడు వినువారు **లాహౌల - వలా ఖువ్వత - ఇల్లా - బిల్లాహ్** అని సమాధానం పలుకవలెను. అజాన్ అయిన తరువత దరూద్ చదివి, అజాన్ యొక్క **"దుఆ"** చదువవలెను.

## నమాజ్

నమాజ్ ఇస్లాం యొక్క రెండవ మూల స్థంభము. ప్రతిరోజు రాత్రి పగలూ, అయిదుసార్లు చేయబడును. దాని వలన మనిషి విశ్వాస శక్తి పెరుగును. సృష్టికర్తను స్తుతించడం మైమరచినపుడు నమాజు ద్వారా మరలా అల్లాహ్‌ని ఆరాధించవలెను. మానవుడు "నమాజు" ద్వారా తన రోజును మొదలు పెట్టును. ఎందుకంటే తొలి నమాజు సమయము ఉషోదయముతో మొదలై సూర్యోదయముతో ముగియును.

## దైవ ప్రవక్తగారు ఈ విధంగా ప్రకటించారు.

"మీ ఇంటి ద్వారము ముందర ఒక సెలయేరు ప్రవహించిన మీరు మీ శరీరమును అందులో రోజుకు 5 సార్లు శుద్ధి పరచిన మీ దేహము మీద మురికి ఉండునా ?" అపుడు ఆయన సహచరులు సమాధానమిచ్చిరి లేదు ఉండదు. మరల ప్రవక్త వారు చెప్పిరి.

"అలాగే అల్లాహ్ అయిదు నమాజుల ద్వారా మనిషి పాపములను శుద్ధి చేయును." (సహి బుఖారి)

## నియ్యత్ (సంకల్పము)

నమాజు చదువుటకు ముందు సంకల్పము (నియ్యత్) చాలా అవసరము. "సంకల్పము" హృదయములో అనుకోవలెను. ఆ సంకల్పమును నోటితో చెప్పకూడదు. నోటితో చెప్పటం ఇస్లాంకి విరుద్దం. అదియు గాక క్రొత్తగా కల్పించబడిన విషయం అవుతుంది. మన ప్రవక్త (స॥అ॥సం) ఆ సంకల్పమును నోటితో చెప్పలేదు. అలాగే ఆయన అనుచరులు, (సహబీలు) కూడా ఇలా చెయలేదు.

## నమాజు యొక్క రకాతుల వివరణ

| | | | |
|---|---|---|---|
| 1) | జోహర్ | : | నాలుగు రకాతులు సున్నత్, నాలుగు రకాతులు ఫరజ్ రెండు రకాతులు సున్నత్ (4 + 4 + 2) (అబూదావూద్) |
| 2. | అసర్ | : | నాలుగు రకాతులు ఫరజ్ (4) |
| 3. | మగ్‌రిబ్ | : | మూడు రకాతుల ఫరజ్, రెండు రకాతులు సున్నత్ (3 + 2) (తిర్మిజి) |
| 4. | ఇషా | : | నాలుగు రకాతులు ఫరజ్, రెండు రకాతులు సున్నత్, ఒకటి లేక మూడు లేక ఐదు రకాతులు వితర్ (4 + 2 + 1, 3, 5, 7..........) |
| 5. | ఫజర్ | : | రెండు రకాతుల సున్నత్ - రెండు రకాతుల ఫరజ్ (2 + 2) |

**నమాజ్ కె అర్కాన్ :** 1) **ఖియామ్ :** ముఖము, శరీరమును "ఖిబ్లా" వైపు ఉంచి నమాజు కొరకు నిలబడాలి

2. **తక్బీరే- తహ్రీమ :** రెండు చేతులను మన భుజముల వరకు లేదా చేతుల వ్రేళ్లను చెవుల వరకు ఎత్తి "అల్లహు అక్బర్" అని పలుకుతూ ఎడమ చేతిపై కుడి చేతిని ఉంచి, రొమ్ము పైన రెండు చేతులను కట్టుకొని నిలబడవలెను. (బుఖారి, ముస్లీం)

3. **సనా :** నూరె ఫాతిహకి ముందు "సనా" దుఆ చదువవలెను.

4. **సూరయె ఫాతిహ :** "తఅవ్వుజ్" చదవిన తరువాత సూరమ్ "ఫాతిహ" చదవవలెను.

5. **రుకు :** "అల్లాహు అక్బర్" అని రుకు చేయవలెను. అపుడు రెండు చేతులు భుజముల వరకు లేక చెవుల వరకు ఎత్తి దించాలి. రుకులో ఉన్నపుడు తల వీపుతో సమానంగా ఉండవలెను. రెండు చేతుల వేళ్ళు దూరముగా చేసి మోకాళ్ల మీద పెట్టవలెను. రుకులో **"సుబ్హన రబ్బియల్ అజీం"** అని మూడు లేక అంతకు మించి చదవవలెను. లేదా ఈ "దుఆ" **"సుబ్హానక అల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ"** అని చదవవలెను.

6. **ఖౌమ :** రుకు నుండి లేచి తిన్నగా ప్రశాంతంగా నిలబడి ఉండుట దానినే "ఖౌమా" అందురు.

7. **తాదీల్ :** అనగా రుకు మరియు సజ్దా ప్రశాంతముగా చేయుట

8. **సజ్దా :** సజ్దా 7 శరీర భాగముల పైన చేయవలెను. 1) నుదుట, ముక్కు 2) రెండు చేతులు 3) మోకాళ్ళు 4) కాలి వేళ్ల మొనలు. సజ్దాలో **"సబ్హన రబ్బియల్ ఆలా"** అని మూడు సార్లు లేక అంతకు మించి అనవలెను. ఆపై ఈ "దుఆ" **"సుబ్హానక అల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ"** కూడా చదవవలెను.

9. **జల్స :** అనగా రెండు సజ్దాల మధ్య కూర్చుండుట. ఆ పిదప ఈ దుఆ చదవాలి **"అల్లాహుమ్మగ్ - ఫిర్లీ - వర్హమనీ - వహ్దీని వ ఆఫినీ - వర్జుఖ్నీ"**

10. **జల్సయే ఇస్తిరాహత్ :** అనగా రెండువ రకాతు మరియు మూడవ రకాతు కొరకులేచి నిలుచునపుడు ముందు కూర్చొని తరువాత లేచి నిలబడుట

11. **తషహ్హుద్ :** ఒక వేళ మగ్రిబ్ నమాజు వలె "3" రకాతుల నమాజు అయితే లేక జోహర్, అసర్, ఇషా నమాజు వలె "4" రకాతుల నమాజు అయితే రెండు రకాతుల తరువాత కూర్చొని తషహ్హుద్ (అత్తహియ్యాతు) చదవవలెను.

2,3,4 రకాతుల నమాజులలో చివరి రకాతు తరువాత తషహ్హుద్, దరూద్ మరియు కోరిన దుఆలు చదివి **"అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్"** అని పలుకుతూ కుడి ఎడమ వైపులకు తల త్రిప్పవలెను.

**నమాజు తరువాత చదువు దుఆలు :** సలాం తరువాత ఇమామ్ మరియు ఇమామ్ వెనుకున్న ముఖ్‌తదీలు ఒకేసారి **"అల్లాహు అక్బర్"** అని శబ్ధంతో పలుకవలెను. ఆ తరువాత మూడుసార్లు **"అస్తగ్‌ఫిరుల్లాహ్"** అని చెప్పవలెను. ఆ తరువాత కోరిన దుఆలు చదవవలెను. ఆ తరువాత 33సార్లు **"సుబహానల్లాహ్"**, 33 సార్లు **"ఆల్‌హందులిల్లాహ్"** 33 సార్లు **"అల్లాహు అక్బర్"** 100వ సారి **"లాయిలాహ ఇల్లల్లాహు - వహ్‌దహు - లాషరీకలహు - లహుల్ ముల్కు - వలహుల్ హమ్దు - వహువ - అలా కుల్లి - షైయిన్ ఖదీర్".**

**వితర్ వివరణ :** ఇషా నమాజు పిదప - ఫజర్ నమాజునకు ముందు, రాత్రి యొక్క చివర చదువ వలసిన నమాజును "వితర్" నమాజు అంటారు. ఈ నమాజు బేసి సంఖ్యలో (1, 3, 5, 7...) ఉండును.

## ఈదైన్ (రంజాన్ మరియు బక్రీద్ పండుగలు)

**నమాజె ఈదైన్ వివరణ :** ఇస్లాంలో రంజాన్ మరియు బక్రీద్ అను రెండే రెండు పండుగలు కలవు. ఈ రెండు పండుగలు తప్ప మరి ఏ ఇతర పండుగలు చేయమని గ్రంధాధారములలో ఋజువు లేదు. ఈ రెండు పండుగల దినములలో చదువు నమాజులను "నమాజె ఈదైన్" అని అంటారు.

**ఈదైన్ నమాజునకు షరతులు :**

1) ఈ నమాజులకు రకాతులు రెండు. వీటిని ముందుగాని, పిదప గాని మరిఏ నమాజులు చదువ రాదు.

2) ఈ నమాజులకు ముందు అజాన్ గాని, ఇఖాయత్ గానీ చెప్పరాదు.

3) మొదటి రకాత్ ఖిరాత్‌కు ముందు ఏడు 'తక్‌బీర్'లు చెప్పవలెను. అదే విధంగా రెండవ రకాతులో ఖిరాతుకు ముందు ఐదు 'తక్‌బీర్'లు చెప్పవలెను.

4) ఖిరాతు బిగ్గరగా చదువవలెను.

5) ఖుత్బా ఉపన్యాసము చెప్పవలెను.

6) రంజాన్ పండుగ ప్రొద్దెక్కిన పిమ్మట కొంత ఆలస్యముగానూ, బక్రీదు పండుగ ప్రొద్దెక్కిన వెంటనే తొందరగా చదవాలి.

7) రంజాన్ పండుగ నాడు బేసి సంఖ్యలో ఖజ్జూరములు తిని నమాజుకు వెళ్ళవలెను.

8) బక్రీదు పండుగ నాడు నమాజ్ చదివిన పిదప మాత్రమే ఖుర్బాని అంగీకరించబడుతుంది.

9) ఈదైన్ నమాజ్‌కు వెళ్ళేటపుడు ఒక దారి, వచ్చేటపుడు మరొక దారి నుండి రావలెను. (బుఖారి)

10) ఈదైన్ పండుగ రోజు క్రింద వ్రాయబడిన తక్బీర్‌లు చదువవలెను. **"అల్లాహు అక్‌బర్, అల్లాహు అకబర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్‌బర్ అల్లాహు అక్‌బర్ వలిల్లాహిల్ హమ్ద్."**

11) బక్రీద్ పండుగ ముందు తొమ్మిది జిల్ హిజ్జ ఫజర్ నుండి, బక్రీదు పండుగ తరువాత మూడుదినముల వరకు అంటే పదమూడు జిల్‌హిజ్జ అసర్ వరకు తకబీర్‌లు చదువ వలెను.

12) తొమ్మిది జిల్‌హిజ్జ నాడు అరఫా రోజా ఉండవలెను.

## మయ్యత్, జనాజా

1) ఎవరైతే చావు బ్రతుకుల్లో ఉన్నారో వాళ్ళ దగ్గర కలిమ **"లాయిలాహ ఇల్లల్లాహు మొహమ్మదుర్ రసూలుల్లాహ్"** చదవ వలెను.

2) చావు వార్త విన్న తర్వాత బిగ్గరగా ఏడవకూడదు. మరియు దుస్తులు చింపుకోవడాన్ని ఇస్లాం నిషేదించింది.

3) చావు వార్త విన్న తరువాత **"ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహిరాజిఊన్"** అని చదువవలెను.

## మయ్యత్ యొక్క గుసుల్ పద్ధతి :

మయ్యత్ అనగా చనిపోయిన మనిషి

1) మయ్యత్‌కు గుసుల్ స్నానము చేయించే వారు దైవ భక్తి గలవారు ఉండవలెను (ఇబ్నెమాజ)

2) మయ్యత్‌కు గుసుల్ ఇచ్చేటపుడు చుట్టూ పరదా కట్టవలెను.

3) మయ్యత్ యొక్క శరీరం నుండి "మూత్ర మలాలు" వేరే మురికిని అన్ని తొలగించాలి.

4) నమాజు యొక్క వజూచేయించవలెను.

5) మూడు లేక ఐదు లేక, ఏడు సార్లు మయ్యత్‌కు గుసుల్ చేయించవలెను. (నీళ్ళను కర్పూరము మరియు రేగాకులతో బాగా ఉడికించాలి)

6) స్త్రీ యొక్క వెంట్రుకలను మూడు భాగాలు చేసి వీపు వైపు పెట్టాలి.

7) గుసుల్ అయిన తరువాత శుభ్రముగా తుడవలెను.

8) మయ్యత్ గుసుల్ అయిన తరువాత కర్పూరం పొడి మరియు అత్తర్ జల్లవలెను.

9) భార్య తన భర్తను, భర్త తన భార్యను స్నానం చేయించవచ్చు.

## కఫన్ (మయ్యత్ యొక్క బట్టలు)

1) కఫన్ మంచిది మరియు శుభ్రంగా ఉండవలెను. (తిర్మిజి)

2) మయ్యత్ పురుషుడు అయితే మూడు బట్టలు, మయ్యత్ స్త్రీ అయితే ఐదు బట్టలు ఉండాలి (బుఖారి - ముస్లీం)

3) కఫన్ తెల్లబట్టలు ఉండాలి.

## జనాజా నమాజ్ పద్ధతి

1) జనాజా నమాజ్‌కి సంకల్పము చేయవలెను.

2) జనాజా నమాజ్‌కి శుద్ధి, వజూ, ఖిబ్ల వైపుకి ముఖం పెట్టి చేయించవలెను.

3) జనాజా నమాజ్‌లో బేసి సంఖ్యలో వరుసగా నిలబడవలెను.

4) పురుషుడికైతే ఇమామ్ ఛాతీ భాగము దగ్గర నిలబడవలెను.

5) మయ్యత్ స్త్రీ అయితే ఇమామ్ మధ్యలో నిలబడవలెను.

6) జనాజా నమాజ్‌లో నాలుగు తక్‌బీర్‌లు పలుకవలెను.

    1) మొదటి తక్బీర్ చెప్పిన తరువాత చేతులు ఛాతిపై కట్టవలెను. తరువాత సురే ఫాతిహ మరియు ఏదైనా చిన్న సూర చదువవలెను.

    2) రెండోవ తక్‌బీర్ చెప్పిన తరువాత దరూద్ చదవాలి.

    3) మూడవ తక్‌బీర్ తర్వాత జనాజా యొక్క "దుఆ" చదువవలెను.

    4) నాల్గవ తక్‌బీర్ తరువాత వెంటనే సలాం చేయవలెను.

## తద్‌ఫీన్ (పూడ్చుట)

1) మయ్యత్‌ని తల ద్వారాగా సమాధి యొక్క పాదాల భాగం నుండి సమాధిలో దింపవలెను. (అబూదావూద్)

2) సమాధిలో మయ్యత్‌ని ఖిబ్లా వైపు పెట్టవలెను. సమాధిలో మయ్యత్‌ని పెట్టేటప్పుడు **"బిస్మిల్లాహి - వ అలా - మిల్లతి - రసూలిల్లాహ్"** అని చదువవలెను. (అబుదావూద్, తిర్మిజి)

3) మయ్యత్‌ని పూడ్చిన తరువాత అతని గురించి దుఆ ఎవరికి వాళ్ళు చేయవలెను. (అబుదావుద్)

4) మయ్యత్‌ని పూడ్చిన తరువాత దాని యొక్క సమాధి భూమికి జానెడు ఎత్తుగా ఉండవలెను. (అబూదావూద్)

5) సమాధిని సిమెంటుతో పటిష్ఠంగా కట్టకూడదు. మరియు మయ్యత్ పుట్టిన తేది మరణించిన తేది లిఖిత పూర్వకంగా సమాధి మీద వ్రాయకూడదు. ఏ సమాధిపై కూడా కూర్చోరాదు. (బుఖారి)

## జకాత్ (ధర్మదానము)

1) జకాత్ ఇస్లాం యొక్క మూడవ మూల స్థంభము

2) జకాత్ మదీన మునవ్వరలో హిజ్రి శకం "2"లో ఫరజ్ అయినది.

3) జకాత్ వలన ధనము మరీ పవిత్రమగును.

4) ఖుర్ఆన్‌లో 82 చోట్ల జకాత్‌ను నమాజుతో పాటు విధించబడినది.

5) జకాత్ ధనికుల నుండి తీసుకొని పేదవారికి పంచబడును.

6) జకాత్ ధనవంతులపై ప్రతి సం॥ ఒకసారి విధిగా భావించబడినది.

## జకాత్ యొక్క ప్రాముఖ్యత :

1) దాన ధర్మము వలన ధనము తరగదు పైగా జకాత్ ద్వారా పెరుగును.

2) జకాత్ వలన ముస్లీం సహోదరుల మధ్య సమాజ్ ఐక్యతకు అవకాశం లభించును.

3) ధనికుడు పేదవానిపై కరుణజూపును. పేదవాడు ధనికుణ్ణి ప్రేమించును. అన్నింటికన్నా మంచిది అల్లాహ్ ఆరాధన పొందుటకు కారణమగును.

### జకాత్ తీయని వారిపై అల్లాహ్ శిక్ష :

ధనికులు ఎవరైతే జకాత్‌ను తియ్యరో వాళ్ళ యొక్క ధనమును ప్రళయ దినము నాడు నరకాగ్నిగా మిర్చి వారి యొక్క నుదుటిపై వీపుపై మరియు ప్రక్క భాగముపై కాల్చబడును. అపుడు ఆ ధనము వాళ్ళతో ఇలా చెప్పను. "ఇహలోకములో నేను మీ యొక్క ధనమును, మీరు నన్ను జమా చేసి పెట్టారు. ఇప్పుడు దాని యొక్క శిక్ష అనుభవించండి.

**క్రింది వ్రాసిన వస్తువులపై జకాతు తీయవలెను.**

| | వస్తువు | నిసాబ్ | తీయవలసిన జకాత్ |
|---|---|---|---|
| 1) | బంగారం | 85 గ్రా॥ | 40వ వంతు (2.5%) |
| 2) | వెండి | 596 గ్రా॥ | 40వ వంతు (2.5%) |
| 3) | సంపాదన | బంగారం ప్రకారం | 40వ వంతు (2.5%) |
| 4) | గనులు (రుక్కాజ్) | ------------- | 5వ వంతు (20%) |
| 5) | పొలము (భూమి యొక్క పంట) | 653 కి॥గ్రా | 10వ వంతు (10%) లేదా<br>20వ వంతు (5%) |

అంటే వర్షపు నీరు, నదుల నీరు, సముద్రపునీలితో పంట పండించినచో దాని నుండి "10వ" వంతు తీయవలెను. మరియు భూమి నుండి మీ యొక్క సొంత మోటరు ద్వారా తీసిన నీటితో పంట పండించినచో దాని నుండి "20"వ వంతు తీయవలెను

గమనిక : 100 రూపాయలకి - రూ. 2.50పై జకాతు అవుతుంది.

**జకాత్ యొక్క ముఖ్య విషయాలు :**

1) జకాత్ యొక్క ధనము కాఫిర్ (గైర్ ముస్లీం) కు ఇవ్వకూడదు.

2) భర్త తన భార్యపై జకాత్ యొక్క ధనము ఖర్చు పెట్టకూడదు. ఎందుకంటే భార్య పోషకుడు భర్త కాబట్టి (అబూదావూద్ తిర్మిజ)

3) భార్య ధనికురాలు, భర్త పేదవాడు అయినచో ఆ భార్య తన జకాత్ ధనమును తన భర్తకు ఇవ్వవచ్చు (ముస్లీం)

## మసారిఫే జకాత్ (ఖుర్ఆన్ 9:60)

1) ఫుఖరా (పేదవాడు) 2) మసాఖీన్ (పేదవాడు) 3) ఆమిలీన్ (పనిచేసిన వాళ్ళు

4) తాలీఫేఖల్బ్ 5) రిఖాబ్ (బానిసలు) 6) గారిమీన్ (అప్పులపాలయినవాడు)

7) ఫీసబీలిల్లాహ్ (అల్లాహ్ మార్గములో) 8) ఇబ్నుస్ సబీల్ (బాటసారి)

## రోజా (ఉపవాసములు)

1) ఉపవాసము ఇస్లాం యొక్క 4వ మూల స్థంభము

2) ఉపవాసములు మదీన మునవ్వరలో రెండవ హిజ్రీలో విధిగా భావించబడింది.

3) రోజాకి సంకల్పము (నియ్యత్) ముఖ్యము.

హదీసు : హజ్రత్ హఫ్సా (ర।।జి) ఉల్లేకించారు. ప్రవక్త (సం।।అ।।సం।।) గారు ఇలా అన్నారు. "ఎవరైతే ఫరజ్ ఉపవాసము కొరకు ఫజర్‌కి ముందు సంకల్పము చేయలేదో వారి ఉపవాసము అంగీకరింపబడదు. (అబూదావుద్)

**రోజాకి ముఖ్యమైన విషయాలు :**

1) సహరి (ఫజర్ నమాజ్‌కి ముందు భోజనం చేయుట)

2) ఇఫ్తార్ (సూర్యాస్తమయం తరువాత ఖజ్జూరము మరియు నీరుతో ఉపవాసము పూర్తిచేయుటకు ఇఫ్తార్ అందురు.)

3) ఇఫ్తార్ తరువాత దాని యొక్క దుఆ చదవవలెను.

4) ఉపవాసము ఉన్నపుడు మిస్వాక్ ఎక్కువగా చేయవలెను.

5) ఉపవాసము ఉన్నపుడు ధానధర్మాలు ఎక్కువగా చేయవలెను.

6) ఖుర్‌ఆన్ గ్రంధము ఎక్కువుగా చదవవలెను. (బుఖారి)

7) రంజాన్ యొక్క ఆఖరి రోజులలో అల్లాహ్‌ను ఎక్కువుగా ఆరాధాఇంచాలి మరియు ఎక్కువగా క్షమాపణ అడగాలి.

8) రంజాన్ యొక్క ఆఖరి పది రోజులలో బేసి సంఖ్య రాత్రులను అంటే 21, 23, 25, 27 మరియు 29వ రాత్రులను అల్లాహ్‌ని ఆరాధిస్తూ జాగరాత్రులు చేయాలి.

## ఖజా రోజాలు :

రంజాన్ మాసంలో వదిలి వేసిన రోజాలను రంజాన్ తరువాత పూర్తి చేయుటను "ఖజా రోజాలు" అందురు.

**ఈ రోజాలు క్రింది వ్రాసిన వ్యక్తులకు వర్తించును.**

1) "ముసాఫిర్" (ప్రయాణం చేసేవాడు)

2) "మరీజ్" (అనారోగ్యంతో ఉన్నప్పుడు)

3) "హామిల" (గర్భిణి స్త్రీ)

4) "ముర్‌జిఆ" (బిడ్డకు పాలు పట్టే స్త్రీ

5) "హాయిజ" (బుతుకాలంలో ఉన్న స్త్రీ)

6) "నిఫాస్" (గర్భస్రావ దినములలో ఉన్న స్త్రీ)

**క్రింది వ్రాసిన రోజుల్లో ఉపవాసము ఉండకూడదు**

1) "ఈదైన్" (రంజాన్ మరియు బక్రీద్ పండుగనాడు (తిర్మిజి, అబుదావూద్)

2) "అయ్యామె తష్‌రీఫ్ (అనగా జిల్ హిజ్జ నెల యొక్క 11,12,13 దినములలో (మస్నదే అహ్మద్)

3) "సౌమెదహార్" (రంజాన్ తప్ప ప్రతీరోజు ఉపవాసం ఉండటం)

4) "సౌమెవిసాల్" (ఇఫ్తార్ చేయకుండా రోజా ఉపవాసం ఉండడం)

5) భార్య తన భర్త అనుమతి లేకుండా నఫీల్ ఉపవాసాలు ఉండకూడదు.

## నఫీల్ రోజాలు :

1) షవ్వాల్ నెల యొక్క ఆరు రోజులు (రంజాన్ తరువాత నెలలో)

2) ఆషూర రోజా (మొహర్రం నెల యొక్క 9 -10 లేక 10-11 దినాలలో రెండు రోజులు ఉండాలి.

3) "షాబాన్" నెలలో కూడా రోజాలు ఉండవచ్చును. (బుఖారి)

4) అయ్యామె బీజ్ రోజులు : (ప్రతీ నెల పదమూడు, పదనాలుగు పదిహేను. ఈ దినములో రోజాలు ఉండవచ్చును. (నసాయి)

5) అరఫా జిల్ హిజ్జ యొక్క 9వ రోజు : (బక్రీదు ఒక రోజు ముందు ఉండే ఉపవాసము)

## క్రింది విషయాలు వలన ఉపవాసము భంగము అవ్వదు

1) మరచిపోయి ఏ ఆహారమును తినిన, పానీయాలు త్రాగిన ఉపవాసము భంగము అవదు (బుఖారి)

2) మిస్వాక్ చేసేటప్పుడు (బుఖారి)

3) ఉపవాసము ఉన్నపుడు భార్యను ముద్దుపెట్టుకోవచ్చు (బుఖారి)

4) ఉపవాసము ఉన్నపుడు వేడి వలన తలపై నీళ్ళు వేసుకోవచ్చును.

5) ఉపవాసము ఉండి నిద్రలో వీర్య పతనము అయినచో ఉపవాసము భంగము అవదు (బుఖారి)

6) తలకు నూనె వ్రాసిన, కళ్ళకు సుర్మా పెట్టిన ఉపవాసము భంగం అవ్వదు (తిర్మిజి)

7) ఉపవాసము ఉన్నపుడు ఇంజెక్షన్ చేయించుకోవచ్చు కాని శరీరానికి శక్తి కలిగించే సిలేన్, ఇంజెక్షన్ కాని ఎక్కించుకో కూడదు.

8) ఉమ్మును మింగవచ్చును, కాని పోగుచేసుకొని మ్రింగరాదు.

9) భార్యతో సంభోగం చేసిన ఎడల సహరి సమయం లేనిచో ముందు వజూ చేసి సహరి చేసుకోవచ్చును. తరువాత గుసూల్ (స్నానం) చేసుకొని నమాజుకు రావలెను (బుఖారి)

**క్రింది విషయాల వలన ఉపవాసం భంగం అగును.**

1) ఉపవాసము ఉన్నపుడు ఏ ఆహారము కానీ, పానీయాలు కానీ తీసుకోకూడదు.

2) కావలని వాంతు చేసుకుంటే ఉపవాసము భంగం అగును.

3) ఉపవాసము ఉన్నపుడు గర్భస్రావము, ఋతుకాల దినములు అయిన ఎడల ఉపవాసము భంగం అగును.

4) ఉపవాస సమయంలో కావాలని వీర్యపతనము చేసిన మరియు భార్యతో సంభోగముచేసిన ఎడల ఉపవాసము భంగం అవును.

5) ఉపవాసం ఉన్నపుడు ఉపవాసం యొక్క సంకల్పమును చెడు సంకల్పముగా మార్చుకుంటే ఉపవాసము భంగం అవుతుంది.

## హజ్

ఇస్లాం యొక్క 5వ మూల స్థంభము. దాని యొక్క ప్రాముఖ్యత

1) హజ్ ద్వారా అన్ని పాపపములు క్షమించబడును. (బుఖారి)

2) విశ్వాసము మరియు జీహాద్ తరువాత అతి ముఖ్యమైన ఆరాధన హజ్ (బుఖారి, ముస్లిం)

3) హజ్‌లో తమ కోసం మరియు ఇతరుల కోసం చేసే దుఆ అంగీకరింపబడుతుంది (ముస్తద్‌రకే, హాకిమ్)

4) రంజాన్ మాసంలో చేసే "ఉమ్ర" హజ్‌కి సమాన ఫలితంగా పొందును. (బుఖారి, ముస్లీం)

5) హజ్ యొక్క విధిని ఎవరైతే తిరస్కరిస్తారో వారు "కాఫిర్" మరియు ఇస్లాం నుండి బహిస్కరింపబడినట్లే మరియు స్తోమత గల వారు హజ్ యాత్ర చేయక పోతే వారి యొక్క చావు యూధుడు మరియు క్రైస్తవుని యొక్క చావుతో సమానము. (తిర్మిజి)

**హజ్ యొక్క రకాలు :**

1. ఇఫ్‌రాద్

2. తిరాన్ హజ్జ మరియు ఉమ్రా యొక్క ఎహ్‌రామ్ ఒకే సంకల్పనముతో కట్టబడుతుంది.

3. తమత్తు హజ్జ మరియు ఉమ్రాకి వేరు వేరుగా ఎహ్‌రామ్ కట్టబడుతుంది.

**ఎహ్‌రామ్ కట్టిన తరువాత క్రింది వ్రాసిన విషయాలు నిషేదింపబడును.**

1 భార్యతో సంభోగం చేయడం 2. చెడు మాట్టాడం 3. తగాదాలు చేయడం

4. తల వెంట్రుకలు కత్తిరించడం మరియు తీయడం 5. పెళ్ళ చేసుకొనుట, పెళ్ళ సంబంధం గురించి మాట్లాడటం 6. వేట ఆడడం, వేట చేసే వారికి సహకరించడం